...-1995 శుక్రవారం 12 పేజీలు సంపుటి : 64 సంచిక :7 విడిప్రతి : రు. 2.00 లు
Regd. No. H.N.L. 18

# జమీన్‌రైతు

స్థాపకుడు : నెల్లూరు వెంకటరామానాయుడు

ఫ్యాషన్లలో పారిస్‌ను మరిపించే
మాడరన్ స్టోర్స్
నూతన షోరూం ప్రారంభోత్సవ
శుభ సందర్భంలో శుభాకాంక్షలు
రొటేరియన్ డి.సి. హరిబాబు,
నెల్లూరు. ఫోన్: 23649

## ప్రభుత్వ కాఠిన్యంతో నక్సల్స్‌లో భయం

నక్సలైట్ల విషయంలో తాడో పేడో తేల్చు కోవడానికి పోలీసులకు స్వేచ్ఛ కల్గించి, రాష్ట్ర ప్రజానీకాన్ని ఉత్కంఠ భరితులను చేస్తున్నది రాష్ట్ర ప్రభుత్వం. వ్యాస్ హత్యతో ఆగ్రహావేశులైన పోలీసులు, బాలరాజ్ కిడ్నాప్ సంఘటనను తమ కనుకూలంగా మల్చుకోవడానికి గట్టి పట్టు పట్టారు. ముఖ్యమంత్రి కూడా వారినే సమర్థించారు. నక్సల్స్ పొరబాటున ఐఎఎస్ అధికారి శ్రీనివాసులును వదిలేయడంతో ఐఎఎస్ ఆఫీసర్లు సైగ్గా వుండి పోయారు. బాలరాజు గిరిజనుడు కాబట్టి, అతడ్ని చంపి గిరిజన తండాలలో వ్యతిరేకతను కొని తెచ్చుకొనేందుకు తీవ్రవాదులు సిద్ధంగా లేరు. తక్కిన ఐదుగురూ చిరుద్యోగులు. వారి జోలికి పోతే సామాన్య ప్రజానీకంలో సానుభూతి పోతుంది. ఈ బలహీనత కనిపెట్టి ప్రభుత్వం అంత కాఠిన్యం ప్రదర్శించింది. ద్రోణంరాజు ఆగం లేకుండా వుండి వుంటే క్రాంతి రణదేవ్ విడుదలకు ప్రభుత్వం

### రాజధాని లేఖ

ససేమిరా అంగీకరించి వుండరు. పోలీసులు ప్రత్యక్షంగా నక్సల్స్ స్థావరాల పై దాడి చేసి, బందీల విడుదలకు ప్రయత్నించి వుండే వారు. అసమ్మతి రాజకీయంతో ఈ సున్నితమైన సమస్య జటిలం కావడంతో ప్రభుత్వం ఇటు రణదేవ్‌ను విడిపించ కుండా, అటు నక్సల్స్ కోరికలు తీర్చకుండా ఆటలాడుతున్నది. బెయిల్ పై రణదేవ్‌ను వదలి పెడ్తాననడమూ కాల యాపనకు ఒక సాకు మాత్రమే.


ప్రభుత్వం ఇంత బిగ్రబిగిసి ప్రవర్తిస్తుందని నక్సలైట్లు వూహించ లేదు. అన్ని దిక్కుల నుంచి తమను కమ్ముక వస్తున్న పోలీసు బలగాలు వారిలో వణుకు పుట్టించాయి. ఇప్పటికి మేక పోతు గాంభీర్యం వదలక పోయినా, బెట్టు తగ్గకుండా ఈ పరిస్థితి నుంచి బయట పడడానికే వారు ప్రయత్నిస్తున్నారు. బేషరతుగా బందీలను వదలి పెడితే ప్రజల్లో చులకనై పోతారు; వారికి హాని తలపెడితే విరుచక పడి ప్రాణం

కొరవ 7 పేజీలో

## మజ్జి పేరు చెప్తే మండి పడ్తున్న కోట్ల

పిసిసి పని తీరు, అధ్యక్షుడు మజ్జి తులసీదాస్ వ్యవహార శైలి పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కోట్ల విజయభాస్కర రెడ్డి తీవ్ర అసంతృప్తితో వున్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని పటిష్టం చేయాల్సి వుండగా తులసీదాస్ సారథ్యంలో పార్టీ కార్యక్రమాలు నీరుగారి పోతున్నాయి. మజ్జి కాంగ్రెస్ పార్టీకి నూటికి నూరొంతులు విధేయుడే. అయితే సమర్థుడు కాకపోవడం వల్ల పార్టీకి చిక్కొచ్చి పడింది. దీనికి తోడు అడపాదడపా మజ్జి చేస్తున్న ప్రకటనలు పార్టీని భ్రష్టు పట్టించడంతో పాటు ప్రభుత్వాన్ని ఇరకాటంలో పడేస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీలో సంఘ విద్రోహక శక్తులున్నాయని, భూమి కబ్జాదారులు, అవినీతి పరులతో పార్టీ గబ్బుకొడుతోందని మజ్జి ఇటీవలనే ప్రకటించి కాంగ్రెస్‌ను దావు దెబ్బతీశారు. పైగా ఎవరెవరు విద్రోహ కారులో, భూమి కబ్జాదారులో తాను చెప్పగలనని కూడా ఆయన నిర్భయంగా చెప్పారు. ఈ ఆరోపణలు పార్టీలోని తన ప్రత్యర్థుల్ని దృష్టిలో పెట్టుకొని చేసినప్పటికీ పార్టీ ఇమేజ్‌ను బాగా దెబ్బతీశాయి. రాష్ట్ర పార్టీనేతగా బాధ్యతతో ఆచి తూచి మాట్లాడాల్సిన వ్యక్తి ఈ విధంగా వెర్రిమొర్రి ప్రకటనలు చేయడం పట్ల పార్టీ శ్రేయోభిలాషులు అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. తాను గతంలో లాగే మళ్లీ అధికారం తెలుగుదేశానికి అప్పగించి పోతానని ప్రచారాన్ని, వచ్చే ఎన్నికల్లో విజయం ద్వారా తిప్పి కొట్టాలని ముఖ్యమంత్రి పట్టుదలతో వున్న సమయంలో మజ్జి

కొరవ 7 పేజీలో



పోష్ లొకాలిటీ-
ఊరికి నట్టనడుమ

అయితేనేం మంచి గాలి, వెలుతురు
ఆహ్లాదమైన వాతావరణం, అన్నిటికి అందుబాటైన
ప్రదేశంలో - క్వాలిటీ, అందం, అధునాతన వసతులతో

**2 బెడ్‌రూమ్ డీలక్స్ అపార్ట్‌మెంట్స్**

నెల్లూరు కస్తూరి దేవి విద్యాలయం ఎదురుగా
సరస్వతి నగర్‌లో గౌరవనీయమైన లొకాలిటీలో
అనుభవం, నైపుణ్యం గల ఆర్కిటెక్ట్స్ - ఇంజనీర్లచే
డిజైన్ చేయబడి, కట్టబడుచున్న 2 బెడ్‌రూమ్ డీలక్స్
ఫ్లాట్స్ కలవు. సంప్రదించండి.

దిల్‌షాన్ కన్‌స్ట్రక్షన్స్

Er. K.V. సుబ్బారెడ్డి - మేనేజింగ్ పార్ట్‌నర్
ఆఫీసు: 23/514, ఫత్తేఖాన్‌పేట,
నెల్లూరు - 524 003.
ఫోన్: 28910

# WE KNOW THE ART OF GROWING PRAWNS AND HARVESTING DOLLORS



CONGRATULATIONS TO STANDARD AQUA FEEDS FOR THEIR SUCCESS

IN FORMULATING HI-TECH INDIAN FEED

**WE MADE AN INDIAN RECORD OF PRODUCING 6844 KGS. OF PRAWNS BY USING INDIGENEOUSLY MADE "STANDARD FEED" AND WITH OUR OWN IN HOUSE TECHNOLOGY**

***THAT MEANS***

***SOWING RUPEES AND HARVESTING DOLLORS***

***SOMETHING EXTRAORDINARY, WHICH OTHERS CANNOT DO.***

***WITH SHARAT .. PROSPERITY ASSURED!***

SHARAT SEA FOODS LTD.
MADRAS

NON RONG GROUP OF COMPANIES,
TAIWAN

**FARM:** VENKANNAPALEM
THOTAPALLIGUDUR MANDAL,
NELLORE DISTRICT.

# నెల్లూరు ముచ్చట్లు
## విలక్షణుడు

### జియ్యర్ స్వామి

శ్రీ త్రిదండి శ్రీ మన్నారాయణ జియ్యర్ స్వామి 9 తేది రాత్రి నెల్లూరు వచ్చారు. పలు కార్యక్రమాలలో పాల్గొన్న అనంతరం 10 తేది రాత్రి విజయవాడ వెళ్లారు.

### వైఎస్ సభలు బాగా జరిగాయి

రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి నెల్లూరు పర్యటన ఆర్భాటంగా, ఆట్టహాసంగా వుండింది. ఆయన నెల్లూరు వచ్చిందేమో పెళ్లిలో ప్రజెంట్ వేసుకోవడానికి. కాని విరాభిమానులు వూరకే వుండనిస్తారా? క్షణం విడుదల లేకుండా కార్యక్రమాలు పెట్టారు.

మొదట నవాబుపేటలో ఒక అభిమాని ఇంట తేనీటి విందు; తర్వాత నర్తకి సెంటర్‌లో లంకా రామశివా రెడ్డి సభ- స్థ కిటకిట లాడింది. మూడే మూడు నిముషాలు మాట్లాడి, కారెక్కి ఆ; ఏఆర్‌సి సెంటర్‌లో మరొక చిన్న సభ - పేలవంగా వుండింది; తర్వాత ఇందిరా భవన్ సందర్శన. అక్కడి నుంచి అంతా కోటం రెడ్డి విజయకుమార్ రెడ్డి సోదరుల ఆర్భాటమే. కీలు గుర్రాలు, తప్పెట్లు, డ్యాన్సులతో; జీపులు, కార్లు, ఆటోల కాన్వాయ్‌తో ఊరేగింపుగా కదలి, గంట సేపు నెల్లూరు రోడ్లను దద్దరిల్ల జేసి, రాత్రి 7 గంటలకు పర్వేదయకాలేజి ఆవరణం చేరారు. బిల్ల మోతతో చెవులు చిల్లులు పడ్డాయి. జనం కూడా ఏమి చెప్తారో విందామని బాగా వచ్చారు. కాని జనం ఆశించినట్లు ఆయనేవర్నీ తిట్టలేదు. కాంగ్రెస్ కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా తాను అండగా నిలబడతానని, ప్రజా సేవ చేయడానికి పదవులేవీ అవసరం లేదని, తాను పోరాడేది పదవుల కోసం కాదని చెప్పారు రాజశేఖర రెడ్డి గారు.

సభలో మాజీ రెవిన్యూ మంత్రి శ్రీ డి ఎల్ రవీంద్ర రెడ్డి పాల్గొన్నారు. కోటంరెడ్డి సోదరులు, పూటుకూరు ఆదిమూర్తి మాత్రం తమ నోటి దురద తీరేటట్లు పంచాంగం చదివారు.

### మునిసిపాలిటీ రిజర్వేషన్ వదంతి

నెల్లూరు మునిసిపాలిటీని రిజర్వు చేస్తారనే వదంతి విస్తారంగా ప్రచారంలోకి వచ్చింది. ఇది ఎవరి సృష్టో తెలియదు. నిప్పులేనిదే పొగరాదంటారు; అందువల్ల తెర వెనుక రిజర్వేషన్ ప్రయత్నం జరుగుతున్నట్లు భావిస్తున్నారు. జనాభా ప్రాతిపదికను బట్టి, నిబంధనల ప్రకారం వ్యవహరిస్తే నెల్లూరు రిజర్వు అయ్యే అవకాశం తక్కువే. రొటేషన్ పద్ధతి ననుసరించినా ఇది వరకు ఒకసారి రిజర్వ్ అయిన మునిసిపాలిటీ కాబట్టి, నెల్లూరు మినహాయించబడాలి. ఇక రాజకీయ ప్రయత్నమంటారా - దానికి ఏ నిబంధనలు, పద్ధతులు అవసరం లేదు. కానీ అంత పట్టుబట్టి రిజర్వు చేయించవలసిన అవసరం ఎవరికుంది? ఏమో- నెల్లూరు జిల్లా రాజకీయాలు అంతు బట్టడం లేదు. అయినా ముఖ్యమంత్రి ఈ ప్రయత్నాలను హర్షించి, ఆమోదిస్తారంటారా? వేచి చూద్దాం!

### రంగడి గరుడోత్సవం

శ్రీ మాగుంట సుబ్బరామిరెడ్డి భూరి విరాళంతో, పది లక్షల ఖర్చుతో పునర్నిర్మితమైన రంగడి బంగారు గరుడ వాహనం సంప్రోక్షణ, తొలి ఉత్సవం 8 తేది జరిగాయి. గుడి ఆవరణంలోని తాయార్ల సన్నిధి నూతన విమాన గోపురం సంప్రోక్షణ కూడా అదే రోజు జరిగింది. రాష్ట్ర దేవాదాయ శాఖ కమీషనర్ శ్రీ సత్తిరాజు, ఆయన సతీమణి, తిరుపతి దేవస్థానం జాయింట్ ఎగ్జిక్యూటివాఫీసరు శ్రీ బి. వెంకట్రామయ్య, శ్రీ మాగుంట సుబ్బరామిరెడ్డి, ఎమ్మెల్యే శ్రీ జె.కె.రెడ్డి, శ్రీ ఆనం వివేకానంద రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఉత్సవం బ్రహ్మాండంగా జరిగింది.

### తెలుగు యువతకు కొత్త అధ్యక్షుడు

జిల్లా తెలుగు యువత అధ్యక్షుడుగా శ్రీ టి. రమేష్ రెడ్డి శిష్య ప్రథముడు శ్రీ పి.టి. రంగరాజన్ నియమితులయ్యారు. ఈ రాజకీయ ప్రమోషన్‌కు "అర్హత"గా కాబోలు, విజిలెన్స్ శాఖ ఆయన పై కిరోసిన్ బ్లాక్ మార్కెటింగ్ కేసు పెట్టింది. అరెస్టు కాకుండా యాంటిసిపేటరీ బెయిలు, పదవీ నియామక పత్రం ఒకేసారి స్వీకరించాడు.

రాజకీయమా, ఏమి నీ మహిమా?

### విఆర్ కాలేజి రాజీనామా?

లా కాలేజిలో లక్షల స్వాహా పై జమీన్‌రైతులో వచ్చిన వార్తకు తట్టుకోలేక కమిటీ కోశాధికారి పదవికి శ్రీ తూపిలి సుందర రామిరెడ్డి రాజీనామా చేశారని తెలుస్తూంది! ఈ వార్త వెలువడగానే జమీన్‌రైతు పై పరువు నష్టం దావా వేయాలని మలగులాలు పడ్డారట. కాని అందులోని ఇబ్బందులు బాగా ఎరిగిన కార్యదర్శి గారు ససేమిరా ఒప్పుకున్నట్లు లేదు. పాప కృత్యాలతో తనకే నిమిత్తం లేక పోయినా, పాప ఫలం మాత్రం నిందల రూపంలో పైన బడడంతో సుందర రామిరెడ్డి గారు రాజీనామా ఇచ్చి, ప్రక్షాళన చేసుకున్నట్లుంది! కాని అసలు మూల విరాట్టులు మాత్రం దొంగకు తేలు కుట్టినట్లు గమ్మున నుండి పోయారు; కడుపు చించుకుంటే కాళ్ల మీద గదా పడేది?

### మాడరన్ స్టోర్స్

ట్రంకురోడ్డు వస్త్ర వ్యాపారంలో అత్యంత పురాతనమైన అంగడి మాడరన్ స్టోర్స్‌ను, ప్రక్కనే వున్న వేణుగోపాల స్వామి దేవాలయ స్థలంలో కొత్త భవనం కట్టి తరలించారు. ఎమ్పీ శ్రీ మాగుంట సుబ్బరామి రెడ్డి 5 తేది

కొరవ 7 పేజీలో


## శ్రద్ధాంజలి...

శ్రీ ఎన్. కృష్ణయ్య గారు

14.1.93 న స్వర్గస్థులైనారు. వారి ఆత్మకు శాంతి చేకూర్చమని భగవంతుని స్మరిస్తున్న

అనసూయమ్మ (భార్య),
రమణయ్య (తమ్ముడు)



శ్రీ నేలనూతల క్రిష్ణయ్య
రిటైర్డ్ టీచర్, కోవూరు

దిలీప్ (కుమారుడు), అరుంధతి (కోడలు), అశోక్ (కుమారుడు), లక్ష్మి సుజాత (కోడలు)
మహాలక్ష్మి (కూతురు), శివరామకృష్ణ(అల్లుడు), గౌరీ శంకర్ (కుమారుడు)

## క్వీన్స్ హెర్బల్ బ్యూటీ క్లినిక్

పెద్ద పోస్టాఫీసు ఎదురుగా, 16/224, ఆచారి వీధి, నెల్లూరు - 1.

**నెల్లూరు స్త్రీలు ఇక ముందు మద్రాసు పోనవసరం లేదు**

బొంబే, హైదరాబాదు, మద్రాసు మొదలైన సిటీలలోని బ్యూటీ క్లినిక్‌లలో లభించే అత్యంత ఆధునిక పరికరాలు మా వద్ద వున్నాయి. మీ అందాన్ని ఇనుమడింప జేయడం గాని; తలలోని చుండు, పులిపిరులు, ముఖం మీద మచ్చలు, అరికాళ్ల పగుళ్లు, అందులో యేర్పడే Infection & Fungus మొదలగునవి పోగొట్టుటకు, కావలసిన

గైల్వానిక్ - హైఫ్రిక్వెన్సి - ఎలక్ట్రాలసిస్ - పెడిక్యూర్ మసాజర్ - ఓజోన్ స్టీమర్ - ఆధునిక మిషనరీలతో మీ అందాన్ని పెంచి మీరు మీరేనా అన్నట్లు మార్చగలము ఒకసారి విచ్చేయండి

**బ్యూటీషియన్స్ కావలెను**

మా బ్యూటీ క్లినిక్‌లో పనిచేయుటకు 10 వ క్లాసు చదివి బ్యూటీషియన్‌గా ట్రయినింగు అయిన వారుగాని, బ్యూటీషియనుగా చేయుటకు Interest వున్నవారు గాని స్త్రీలు కావలెను. వెంటనే సంప్రదించండి.

విజయారెడ్డి
చీఫ్ బ్యూటీషియన్

## మా రికార్డు బద్దలు చేసే అవకాశం మరొకరికెందుకిస్తాం?

**1992**

కేంద్ర ప్రభుత్వ యాజమాన్యంలోని 'టాస్‌ఫారం' లో స్టాండర్డ్ ఫీడ్‌తో - హెక్టారుకు 4500 కిలోల రొయ్యల ఉత్పత్తి సాధించి జాతీయ రికార్డు నెలకొల్పాం!

**1993**

శరత్ సీ ఫుడ్స్ లిమిటెడ్ వారి అత్యాధునిక రొయ్యల ఫారంలో స్టాండర్డ్ ఫీడ్‌తో హెక్టారుకు 6844 కిలోల ఉత్పత్తి సాధించి నూతన జాతీయ రికార్డు నెలకొల్పాం!

రొయ్యల మేతకు విదేశాల దయాదాక్షిణ్యాల పై ఆధార పడాలన్న దురభిప్రాయం తొలగించి భారతదేశ ప్రతిష్ట పెంచ గల్గినందుకు మాకెంతో గర్వంగా వుంది!

ఈ అద్భుత అవకాశం మాకు కల్పించిన

శరత్ సీ ఫుడ్స్ లిమిటెడ్

ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్
శ్రీ ప్రసాద్ రెడ్డి గారికి

డైరక్టర్
శ్రీ బి. వెంకట్రామ రెడ్డి గారికి

మా హృదయ పూర్వక కృతజ్ఞతలు

## స్టాండర్ అక్వా ఫీడ్స్

నెల్లూరు

# KORA

26054 (OFF)
25368, 24464
25403, 27720

## INSTITUTE OF ENGINEERING MEDICAL

## ENTRANCE COACHING

TEKKEMITTA
NELLORE-3

© 24041

# CRASH PROGRAMME

FOR

# 1993 EAMCET

(English Medium Only)

will commence from **16.4.1993**

and extend upto **3 days** before **EAMCET – 93.**

Limited Hostel accomodation is available for both BOYS & GIRLS.

Send Rs.25/– by M.O. only for Application Form and Prospectus

**Applications will be issued from 25-2-93**

MANAGING DIRECTOR
KORA

ROOPA ADS


Edited, Printed and Published by N. Dolendra Prasad at Zamin Ryot Press, Nellore OFFSET Printing at Nayagara Books (Pvt) Ltd.